Eenaadu Mahaboobnagar (Kalvakuthy Mandal) EDITION - March 22, 2012

# ఏకాగ్రతతో చదివితే విజయం : ఆర్జేడీ లక్ష్మారెడ్డి

**ఆమనగల్లు గ్రామీణం, న్యూస్‌టుడే :** విద్యార్థి లక్ష్యాన్ని పెట్టుకొని ఏకాగ్రతతో చదివినప్పుడే విజయం సాధిస్తారని ఆర్జేడీ లక్ష్మారెడ్డి అన్నారు. జిల్లా విద్యాశాఖ, వందేమాతరం ఫౌండేషన్ ఆధ్వర్యంలో అయ్యసాగర్ క్షేత్రంలో బుధవారం ఏర్పాటు చేసిన పదోతరగతి విద్యార్థుల ప్రేరణ తరగతుల శిక్షణ శిబిరం ముగింపు సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థులు ఏకాగ్రతతో చక్కగా విన్నప్పుడే పరిపూర్ణంగా చదవగలరని సూచించారు. మీ చుట్టూ ఉన్న ప్రతి విషయాన్ని తెలుసుకొని ప్రతి అంశంలో విజ్ఞానాన్ని చూడవచ్చని విద్యార్థులకు సూచించారు. వందేమాతరం ఫౌండేషన్ రాష్ట్ర కార్యదర్శి యద్మ మాధవరెడ్డి మాట్లాడుతూ ఫలితాల్లో 550 మార్కుల పైబడి సాధించిన విద్యార్థులను విమానంలో హైదరాబాద్‌లోని ప్రముఖ కేంద్రాలను చూపిస్తానని తెలిపారు. సమావేశంలో ముందుగా యోగా గురువు రమేష్ గురూజీ సరస్వతీ మాతాకు జ్యోతిప్రజ్వలన చేసి సామాశం ప్రారంభించారు. అనంతరం విద్యార్థులు తల్లిదండ్రులకు, శిక్షణ ఇచ్చిన గురువులకు పాదపూజ చేశారు. స్మార్ట్ థియేటర్ ఫర్ ఎడ్యుకేషన్ పప్పెట్రీ ఆర్ట్స్) (క్రాఫ్ట్ సంస్థ నిర్వాహకురాలు పద్మిని బాల్యవివాహాలు వద్దు చదువే ముద్దు అని బొమ్మలతో నాట్య ప్రదర్శన చేసి అందరిని అలరించారు. శిక్షణ శిబిరంలో శిక్షణ ఇచ్చిన ఉపాధ్యాయులను, శిబిరం బాధ్యులు గోపాల్‌జీ, శంకర్, శంకర్‌రావులను ఆర్జేడీ లక్ష్మారెడ్డి శాలువాతో సత్కరించి, ప్రశంసా పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో జిల్లా ఉపవిద్యాధికారి సుదర్శన్‌రెడ్డి, వందేమాతరం ఫౌండేషన్ రాష్ట్ర అధ్యక్షుడు భానుప్రకాష్, జిల్లా కార్యదర్శి నర్సిరెడ్డి, అయ్యసాగరం ఆలయాల ఫౌండర్ అహల్యాదేవి, ఆమనగల్లు ఎంఈవో కిషన్ పాల్గొని మాట్లాడారు.



మాట్లాడుతున్న లక్ష్మారెడ్డి